# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది: 24.07.2019 (బుధవారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXX /58/2019 తేది: 19.07.2019

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 32-39 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 23-28 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 32-38 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- రాబోవు ఐదు రోజులలో వర్షపాత సూచనలున్నందున వర్షాలు కురిసిన తరువాత ఈ క్రింది సూచనలు పాటించాలి.
  - దక్షిణ తెలంగాణా మండలంలో ఆముదం పంటను విత్తుకోవచ్చును.
  - **కంది పంటను వరుసల మధ్య దూరం తగ్గించి అధిక సాంద్రతతో విత్తుకోవాలి.**
  - తక్కువకాల పరిమితి గల మొక్కజొన్న రకాలను నీటి లభ్యత ఉన్న ప్రాంతాలలో మాత్రమే విత్తుకోవాలి.
- ప్రత్తి మరియు సోయాచిక్కుడు పంటలను విత్తుకోరాదు.
- నీటి కొరత దృష్ట్యా వరి పంటను సాగు చేయకూడదు. తరువాత వర్షపాతం వల్ల నీటి లభ్యత ఏర్పడిన సమయంలో నేరుగా వరి విత్తనం వేసే పద్ధతిలో సాగు చేయాలి.
- వర్షాధార పంటలలో అంతర కృషి చేసుకొని నేలలోని తేమను సంరక్షించుకోవాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో బెండ, చిక్కుడు మరియు తీగజాతి కూరగాయలను విత్తుకోవాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 24.07.2019 (Till Wednesday morning)**

**BulletinNo.XXX/58/2019** **Dt:19.07.2019**

During last three days light rains occurred at few places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 32-39$^{0}$C and 23-28$^{0}$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at many places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 32-38$^{0}$C and 22-27$^{0}$C respectively.

**WEATHER BASED AGRO-ADVISORIES**

- In view of rainfall forecast for the next five days the following measures may be taken up after receipt of rainfall
  - Take up sowing of Castor crop in Southern Telangana Zone.
  - Take up sowing of Redgram at closer spacing.
  - Take up sowing of Maize with short duration hybrids wherever lifesaving irrigation is available.
- Do not go for sowing of Cotton, Soybean.
- In view of shortage of water, don't take up growing of rice nurseries. However, go for direct seeding of rice under puddled conditions after receipt of sufficient rains.
- Intercultivation of rainfed crops may be taken up to conserve soil moisture.

**Vegetables**

- If incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Take-up direct sowing of Gourds, Beans and Bhendi wherever irrigation facility is available.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC), PJTSAU,**
**Rajendranagar, Hyd-30.**